JET16-4-TE

# కష్టకాలంలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? కార్యక్రమం-4.

**అనౌన్సర్:** ఈ రోజు జాస్ ఆంకర్ బర్గ్ షో లో జీవితంలో ఆశ్చర్య కార్యాలు జరుగుతాయి. ఈ రోజు ఆరోగ్యంగా ఉంటే, రేపు మీకు మరణాంతకమైన వ్యాధి ఉన్నదని డాక్టర్ చెప్పవచ్చు. విపత్తులు, వాతావరణం, నేరాలు, రోగాలు మన జీవితాల్ని ఒక్క క్షణంలో మార్చివేయ గలవు. అలాంటప్పుడు దేవుడు ఎక్కడున్నాడని ప్రజలు అడగవచ్చు. వీళ్ళు, వారికంటే ఎక్కువ బాధలు అనుభవించిన వారి వద్దనుండి జవాబులను కోరుతున్నారు. ఈ రోజు, ఇలాంటి ఇద్దరి కథనాల్ని వినండి.

జాని ఎరిక్సన్ టడా. పదిహేడేళ్ళ వయసులో ఈత కొడుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో వెన్నెముక విరిగి పక్షవాతం వచ్చింది. గత యాబై ఏళ్ళుగా చక్రాల కుర్చీలోనే కూర్చుని ఉన్నది. దానిపైన, చాతి కేన్సరు రాగా ప్రతీదినం విపరీతమైన నొప్పితో బాధపడుతుంది. మూడి బైబిలు ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు డా. మైకేల్ ఎస్లె కి భరించలేనంత వీపు నొప్పి రావడంతో ఆపదవికి రాజీనామా చేశాడు. చాలా సార్లు ఆపరేషనులు చేసి. డిస్క్ లన్నిటినీ డాక్టర్లు పూర్తిగా తొలగించి వేసి, ప్రాణాలు కాపాడేందుకు వెన్నెముకలోని ఎముకలన్నిటినీ కలిపారు. ఇప్పుడు బ్రెంట్ వుడ్, టేనేస్సీ లో బైబిలు సంఘములో ప్రధాన పాస్టరుగా పనిచేస్తున్నాడు కానీ, విపరీతమైన నొప్పితో బాధపడుతున్నాడు. వీరిద్దరూ. కష్టాల్లో దేవుడు ఎక్కడ ఉన్నాడనే ప్రశ్నకు ఈ రోజు జవాబిస్తారు. ఈ ప్రత్యేక జాస్ ఆంకర్ బర్గ్ షోలో మాతో కలుసుకోండి.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాస్ ఆంకర్ బర్గ్. దీన్ని చూస్తున్నందుకు వందనాలు. మన మధ్యకు ఈ రోజు అతిదులుగా డా. మైకేల్ ఎస్లె, డా. జాని ఎరిక్సస్ టడాలు వచ్చారు. చాలా ముఖ్యమైన అంశాన్ని చర్చించబోతున్నాం. అవిటి వారు, వ్యాధులతో బాధపడుతున్న వారు – మేము మీ గురించే చెబుతున్నామేమో. మీకు కేన్సర్ ఉన్నదేమో ALS వ్యాధి ఉన్నదేమో, ఏదో ఒక అవిటితనం, గుండెపోటు వచ్చిందేమో. మరేదో వ్యాధి ఉన్నదేమో – మీరెందుకు దేవునికి ముఖ్యులు? మీ జీవితానికి ఒక అర్థం ఎలా లభిస్తుంది? అనే ఆశనే వదులుకున్నారేమో? మీలో కొందరి శారీరం జానీ లా చచ్చు పడిందేమో. చక్రాల కుర్చీలోనో మంచం లోనో పడి ఉన్నారు. లేదా మా అమ్మలాగా నడవలేక, మాట్లాడలేక పడుకుని ఉన్నారేమో. మనసు నిశితంగా ఉన్నది. ఐతే శరీరం మాత్రం కదలడం లేదు. అవయవాలు కృశించి పోతున్నాయి. మీది ఏమీ చెయ్యలేని నిస్సహాయత.

జాని, కొందరికి మానసిక వేదనలుంటాయి. బిడ్డపోయింది, భర్త పోయాడు, ప్రియులైన వారు చనిపోయారు. తాము ఇప్పటికీ దేవునికి ముఖ్యులమేనని, తమ జీవితాల కొక లక్ష్యం, సంకల్పం ఉన్నాయని ఎలా గ్రహిస్తారు? వారు వ్యాధితో పడకన పడినట్లైతే, పక్షవాతంతో చక్రాల కుర్చీలో పడి ఉన్నట్లైతే, వారి కష్టాన్ని సర్వలోకాధిపతి గమనించకుండా ఉండడని, తప్పక ప్రతిఫలాన్నిస్తాడని వారెలా గ్రహిస్తారు?

జొని ఎర్కసస్ తడ: ఊ. నా స్నేహితుడు జాస్ మెక్- అలెక్జాండరు గుర్తుకు వస్తున్నాడు. ఆరడుగుల అందగాడు. ఐతే నరాల వ్యాధినోకి అతడి శరీరం క్రమ క్రమంగా కృశించిపోసాగింది. చాలా కాలం పాటు మూడు చక్రాల స్కూటరులో తిరుగ గలిగాడు ఆ మోటారు స్కూటరులోనే ఆసుపత్రిలో రోగుల్ని సందర్శిస్తుండేవాడు. తీవ్రమైన అవిటితనంలో కోడా ఇతరులకు పరిచర్య చెయ్యాలనే కోరిక. ఐతే వ్యాధి శరీరాన్ని ఆక్రమించుకున్నది.

కొంత కాలానికి మరీ నీరసపడిపోగా, హాలు మధ్యలో పడుకోబెట్టి గొట్టం ద్వారా ఆహారాన్ని అందించవలసిన పరిస్థితి వచ్చింది, గుసగుసగా చిన్నగా మాట్లాడేవాడు.

నేనతన్ని సందర్శించినపుడు – అతణ్ణి సందర్శించడం నాకిష్టం – ఎందుకంటే అతడు సతోషంగా మాట్లాడ్డం చూసి నేను ధైర్యం తెచ్చుకునేదాన్ని. ఐతే, ఒకరోజు రాత్రి అతడికి సరిగా ఊపిరందటం లేదు. సహాయం కోసం ఎవర్నీ పిలవలేక పోతున్నాడు. భార్య మేడగదిలో ఉన్నది. మోనిటర్ అతని బలహీన స్వరాన్ని పట్టుకోలేకపోయింది. ఆ రాత్రి ఒక చీమ అతణ్ణి కరవడం మొదలు పెట్టింది. తర్వాత చాలా చీమలు, తర్వాత వందల చీమలు తర్వాత వేలాది చీమలు. నల్లని చీమలు అతని శరీరాన్ని ఆక్రమించుకుని, ముకుల్లో, కళ్ళల్లో, చెవుల్లో దూరాయి. అరుద్దామని ప్రయత్నించాడు కాని వీలవలేదు.

నాకీ వార్త తెలిసి నపుడు, నేను ఇంగ్లండులో ఉన్నాను ఆ ఈమెయిలు చదివి విభ్రాంతికి గురయ్యాను. అతడి భార్య ప్రార్థించండి, అతడింత కృంగి పోవడం చూడలేనని అన్నది. నేను ఇంగ్లండు నుండి వచ్చిన వెంటనే నేరుగా వెళ్లి నా స్నేహితుడిని సందర్శించాను. ఆ రాత్రి చీమల దాడికి అతడి చర్మపు వాపు ఇంకా తగ్గలేదు. ఐనప్పటికీ అతడి కళ్ళలోని మెరుపు అలాగే నిలిచియున్నది. బలహీనపు చిరునవ్వుతో నేను చీమల్ని జయించాను జానీ, చీమల్ని జయించాను, బ్రతికానని చెప్పాడు.

క్షమించండి, కంఠం రుద్ధ మవకుండా నేనీ కథను చెప్పలేను. “పరలోకంలో ప్రధానులకును, అధికారులకును సంఘం ద్వారా తన నానా విధమైన జ్ఞానం తెలియబడవలెనని ఉద్దేశించి దేవుడు నాకు ఈ కృపను అనుగ్రహించెను” అనే ఎఫెస్సీ 3:10 వచనం నుండి జాస్ ఆదరణ పొందుతున్నాడు. వృధాప్యంలో జాస్ వద్దకు ఎక్కువ మంది వచ్చేవారు కాదు. రోగంతో పడి ఉన్న అతడిని ప్రజలు మరిచిపోయారు. అతడు ఎక్కువ మందితో కలిసేవాడు కాదు. అందరితో మాట్లాడాడు. అతడి సాక్ష్యం ఎక్కువ మందిని ప్రభావితం చెయ్యలేక

పోయింది. ఐతే ఇంట్లో, హాలు మధ్యలో ఉన్న అతడి మంచం, మెరిసే సాక్ష్యంగా నిలిచింది. అతడి జీవితం దేవుడు తనను గురించి పాఠాలను రాస్తున్న నల్ల బల్లలాగుండేది. నా కృప నీకు చాలును! బాదితులలకు సహాయం, బాధితుల ఆర్తనాదాన్ని విందును. వారి కష్టములలో నిత్యము సహాయపాడుదును. కేవలం లోకంలోని కొందరికి మాత్రమే కాక, అన్ని రకాల శక్తులకు అధికారులకు మనకు కనపడని అనేక కోట్ల జీవులకు దేవుడు. జాస్ విశ్వాసాన్ని చూస్తున్నాడని నాకు అనిపించింది. ఇలాంటి విశ్వాసాన్ని పుట్టించడానికి ఇతని దేవుడు ఎంత గొప్ప వాడై ఉంటాడో నని ఆ శక్తులు తప్పక తలంచి ఉంటాయి.

ఒంటరితనంతో, రోగాలతో కష్టపడుతున్న పలువురు ప్రజలు నాకూ, మైకేల్ కూ తెలుసు. 'బాధల స్నేహితులనే' సంస్థను నడుపుతున్నాం. ఇలాంటి పలువురు చాలా ఏళ్ళుగా పడకలోనే పడి ఉన్నారు. ఒకరిద్దరు పదేళ్లుగా పడి ఉన్నారు. ఎక్కడో మూలాన ఉంటారు జాస్ మెక్- అలెక్జాండరు కథలా ఎవ్వరూ వారి వద్దకు రారు. ఎవ్వరూ సందర్శించి వారి సాక్ష్యాల్ని వినరు. ఒంటరి తనం ఐతే ఒక సంగతి, దేవుని కృప వారిని ప్రోత్సహించి నిలిపి ఉంచుతుండగా అనేక కోట్ల వ్యక్తులు, దేవుడు ఎంత గొప్ప వాడనే సంగతిని తెలుసుకుంటున్నారని అనుకుంటాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ___:___దేవునితో కలిపి ఆత్మలోకం వారిని చూస్తున్న సంగతిని మాట్లాడు కుంటున్నామని అనుకుంటాను. మారుమనసు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతలు సంతోషిస్తారని లూకా 15:10 చెబుతున్నది. ఆత్మల లోకం సాగుతున్న ఈ యుద్ధాన్ని జాగ్రత్తగా గమనిస్తున్నది. వేరెవ్వరూ చూడడం లేదు. దేవుడు, దేవదూతలు, మంచీ, చెడులు – ఏం జరుగుతున్నాదో చూస్తున్నారు.

**జోని ఎర్కసస్ తడ:** మీరన్నది నిజం. ఔనా, అనగా అత్యంత అల్పునిగా క్రింది స్థానంలో ఉన్న విశ్వాసి జీవితాన్ని ఒక యుద్ధ రంగంగా జగత్తులోని అధిక బలం కలిగిన శక్తులు వాడుకుంటూ ఇక్కడ పోరాటం

సాగిస్తాయని గ్రహించాలి. ఏమంటారు? ప్రభువును విశ్వసించి ఆయనకు విధేయత చూపడం ఎంత ముఖ్యమైనదో దీన్ని బట్టి మనమందరం తెలుసుకోవాలి. కొంత కాలం క్రితం జాస్ మాక్- అలెక్జాండరు చనిపోయిన తర్వాత. అతడి ఆత్మ దేవుని సింహాసనం వద్దకు వెళ్తున్నప్పుడు అతడు వారి దృష్టిలో గొప్ప మర్యాదను పొందినందున కోట్ల సంఖ్యలో దేవదూతలు బారులు తీరి నిల్చుని ఈ పరిశుద్ధునికి సమస్కరించారని దేవదూతలు సంతోషిస్తున్నట్లయితే, అదే పాపి దేవుని పరిశుద్ధుడుగా మారి కష్టకాలంలో తీరని వ్యాధులలో కూడా దేవునిపై విశ్వాస్సాన్ని వదలక ఆయన్ని సేవిస్తూ ఉంటే, అతణ్ణి గురించి దేవదూతలు ఇంకెంత అధికంగా సంతోషిస్తారో?

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__ఊ. ప్రజలు యేసు క్రీస్తు న్యాయ సింహాసనం ఎదుటకు రావడాన్ని గురించి నేను మనసులో ఊహించుకున్న కథను మీకు చెబుతున్నాను. అక్కడికి నా స్నేహితుడు జాస్ వచ్చాడు. అతడు ముందుకు నడుస్తుండగా దేవుని స్వరం నా కుమారుని సేవించిన వాడు ఇతడే అని గంభీరంగా పలుకుతున్నది.

జొని ఎర్కసస్ తడ: హల్లెలూయా!

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__అతడిని గౌరవిస్తున్నాం.

జొని ఎర్కసస్ తడ: ఆ అవకాశాన్ని నేను వదులుకోలేను. నేను అక్కడ ఉండాలి. నేను జాస్ మెక్ – అలెక్జాండరు తోటి నిల్చోవాలి. నా సణుగుళ్ళతో, గొణుగుడుతో నా రాక్షకునికి అవమానాన్ని, ఆయన మార్యాదకు మచ్చను కలిగించకూడదు. నా పాపపు ఒప్పుదలను వదలను. మునుపటి మన కార్యక్రమంలో మైకేల్, హెబ్రీ పత్రికలోని ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదమనే వాక్యాన్ని గురించి చెప్పాడు. పరలోకంలో

గౌరవించబడే వారి వరుసలో నేనూ ఉండాలి. దీనికి పునాది ఈ లోకంలో వేయబడుతుంది. మన విశ్వాసం వాస్తవమైనదని నిరూపించుకునేందుకు మనకు కొద్ది సంవత్సరాలే ఉంటాయి. సణక్కుండా సహనంతో, నా రక్షకుడిని వెంబడిస్తూ నా విశ్వాసం వాస్తవమైనదని నిరూపించుకుంటాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ___:_ప్రజలు, జాన్ వంటివారితో ప్రభావితులవడాన్ని గురించి చర్చించకముందు, యోబు సంగతిని గమనిద్దాం. సాతానుకు దేవునికి సంభాషణ గురించి యోబుకు ఏమాత్రం తెలియదు. ఔనా? దాన్ని గురించి చెప్పండి.

**డా. మైకేల్ ఈస్లి** :మూడు సార్లు యెహోవా, యెబు గ్రంధంలో సాతానుతో 1:8;1:12;2:6 లలో మాట్లాడినట్లు మనం బైబిలులో చూస్తున్నాం. కనుక ఈ వాక్యభాగపు ప్రారంభం అద్భుతంగా ఉన్నది. న్యాయ వంతుడైన యోబు తన పని చూసుకుంటున్నాడు. ఔనా? యెహోవా సాతానుతో మాట్లాడాడు. ఈ భాగంలో దేవుడు, సాతానును రెచ్చగోడుతున్నట్లుగా అనిపిస్తుంది. ఐతే వీరిద్దరి మధ్య బేరసారాలు సాగుతుండగా యోబును మరింతగా వేధించడానికి దేవుడు సాతానుకు అనుమతి నిస్తున్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ___:_యోబు, న్యాయవంతు డంటూ దేవుడు అతణ్ణి గురించి గొప్పగా చెబుతున్నాడు.

**డా. మైకేల్ ఈస్లి** :జాన్ లాగా, యోబు నీతిగా న్యాయంగా జీవిస్తుండగా దేవుడు మనకు తెలియని కారణాల్ని బట్టి, అతడికి శ్రమ కలిగేందుకు అనుమతించాడు. నీవతన్ని తాకవచ్చు, అతణ్ణి చంపకూడదు అన్నాడు. సాతాను అతడి బిడ్డల్ని, పశువులను చంపాడు. భార్య దేవుని దూషించి మరణము కమ్మని చెప్పింది. నేనింత వేదన పడుచుండిననూ పరిశుద్ధ దేవుని మాటలను ఒప్పుకొనకుండ లేదని ఆదరణ పొందుదును అని అతడనడం నిజంగా అద్భుతం జాని ఐనా, జాన్ ఐనా లేక కష్టపడుతున్న ఎవరైనా, ఈ విపరీత కష్టాన్ని

భరిస్తూ దేవుని వదలనని చెప్ప గలరా? నిజమే, నాకు ప్రశలున్నాయి ఎందుకని కొందరడుగుతారు. ఎలాగని నేనంటాను? జాని కూడా ఇలాగే ప్రశ్నిస్తుంది ఐతే నేను దేవుని వరాలను. ఇలాంటి అవిటితనంలో ఎలా జీవించాలనే బలహీన విశ్వాసిని నేను. మేమిద్దరం గతంలో మా కార్యక్రమాలలో తెలిపినట్లుగా, బాధితులకు ప్రోత్సాహాన్నిచ్చేందుకు, వ్యాదులలో, కష్టాలలో పడి ఎలాంటి ఆశాభావం లేకుండా జీవిస్తున్న వారిని కొంచం ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నాం. జానీ చేస్తూన్నట్లే నేను ప్రజల్ని సందర్శించి, నాకున్న సమయంలో దాదాపు పదిశాతం వెచ్చిస్తూ, దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతున్నవారు, వదలని రోగాలు, వీపులో నొప్పి- వీరికి ఈమెయిలు పంపిస్తూ, ఫోన్లో వారితో మాట్లాడుతూ, వారిని నేరుగా కలుస్తూ, యేసు క్రీస్తుపై ఆధారపడమని, నిరాశా నిస్పృహలలో కృంగిపోవద్దని చెప్పి ప్రోత్సహిస్తుంటాను. మోడీ సంస్థలో నాకొక స్నేహితుడుండేవాడు. ఇప్పుడు ప్రభువుతో ఉన్నాడు. అతడు మైకేల్, దిగులు పడకు, దిగులు పడి నువ్వేమీ సాధించలేననే వాడు. వ్యాధి ఎందుకు వచ్చిందో అర్థం కాకపోయినా క్రీస్తును విశ్వసించడమే దీనిలోని ముఖ్యాంశం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: ___:__**ఊ. యోబు ఆరోగ్యాన్ని చెడిపెందుకు కూడా దేవుడు అనుమతిచ్చాడు. అతడి శరీరం నిండా కురుపులు వచ్చాయి. ఔనా? ఆయన నన్ను చంపినాను నమ్మకంగా ఉంటానని యోబు చెప్పాడు. మా స్వీడిష్ తాతయ్య భార్య చనిపోయినపుడు ఈ వచనంలోని భావాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకోగలిగాను. అతడెక్కువమాట్లాడే వాడు కాదు. సమాధి కార్యక్రమంలో మాట్లాడాడు. ఆయన నన్ను చంపినను, నమ్మకంగా ఉంటానని మాత్రం చెప్పి కూర్చున్నాడు. ఆ ఒక్క మాటే. నేను దాన్ని మర్చిపోలేను. దేవునికి తాను చేస్తున్న పని తెలుసు గనుక తన సమస్యల్ని తీరుస్తాడని నమ్ముతున్నాడు.

సరే ఎంత ప్రయత్నించినా వ్యాధి తగ్గక పోతున్నపుడు శరీరం వ్యాధితో కృంగి కృశించి పాడైపోతున్నపుడు, ఎందుకింకా బ్రతకడం? ప్రస్తుతం అమెరికాలోను, ప్రపంచంలోను అనేక ప్రాంతాలలోను, నిరంతరం వ్యాధితో

బాధపడే కన్నా ఆత్మహత్య చేసుకోవడం మంచిదంటున్నారు. మరణిస్తే సమస్య ఉండదు. ఎందుకు ఆత్మహత్య చేసుకోకూడదు? వీరింకా లోకంలో చెయ్యాల్సిన పనులున్నాయా?

**డా. మైకేల్ ఈస్లీ :**దీనిని లోతుగా విశ్లేషించి ఒక నిర్ణయానికి రావడం చాలా కష్టం. ఐతే కీర్తనలు 115, 116 నన్నెంతగానో సవాలు చేశాయి – "మృతులును మౌన స్థితిలోని వారును యెహోవాను స్తుతింపరు, మేమైతే, ఇది మొదలుకొని నిత్యము యెహోవాను స్తుతించెదమనే వాక్యం". చెయ్యాల్సిన పని ఇంకా ఉంది. ఒక సారి చనిపోతే, ఇక ఏపనీ చెయ్యలేం. నిజమే, ప్రజలు, చనిపోయిన వారు చాలా మంచివారంటూ సమాధి కార్యక్రమంలో పొగుడుతారు. ఐతే, మృతులకు సజీవులకున్న అవకాశాలుండవు. ఆ తర్వాత కీర్తనలు 116:15 లో యెహోవా బక్తుల మరణం ఆయన దృష్టికి విలువగలదనే ముఖ్యమైన మాట ఉన్నది. ఈ రెండు వచనాల్ని కలపండి. నా కాలం ముగిసిందనే హక్కు మనకు లేదు. ఐతే భక్తుల మరణం దేవునికి విలువైనది. ఆయన దాన్ని గమనిస్తాడు.

గతంలో మా గురువుగారి సమాధి కార్యక్రమానికి వెళ్లాను ప్రధాన కార్యక్రమానికి ముందు ఒక చిన్న ఆరాధన. అతడి ప్రియ మిత్రుడు, ద్వితియోపదేశకాండంలో దేవుడు మోషేను పాతిపెట్టిన సంగతులను ఆ ఆరాధనలో చదివి వినిపించాడు. అతడు నేనెన్నడూ వినని ఒక సంగతిని చెప్పాడు. దేవుడే దిగివచ్చి తనకు ప్రియుడైన సేవకుడు మోషేను పాతిపెట్టడంలో గొప్ప ఘనత ఉన్నదని వివరించాడు. దీన్ని బట్టి మరణానికి ఒక స్థలం, కాలమున్నదని గ్రహించాను. ఆ నిర్ణయం మన చేతులలో లేదు. భక్తులు ఈ లోకంలోంచి మరో లోకంలోకి మారడం దేవుని కెంతో ప్రియమైనది.

ఈ వ్యాధులను, నొప్పిని అంగీకరించి, పరిస్థితులెలా ఉన్నప్పటికీ దేవుడు కోరుతున్నటువంటి స్త్రీ పురుషులుగా జీవిస్తూ, విశ్వాసాన్ని నిలుపుకుని, "నేను భయపడకుండా జీవితంలో ముందుకు వెళ్ళగలను. నాకు

అడ్డంపడుతున్న వారికోసం ప్రార్ధిస్తాను. ఈ నొప్పిని, వ్యాధిని భరించడానికి చాలినంత కృపను దయచేయమని ప్రార్ధిస్తాను". అని చెప్పగలగాలి, దేవుడిచ్చిన కాలాన్ని మించి సొంత నిర్ణయం తీసుకునే హక్కు మనకు లేనేలేదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__ఊ. ఆత్మ హత్య చేసుకోవాలని అనుకుంటున్న మీ స్నేహితురాలితో మాట్లాడి ఆమె నిర్ణయాన్ని మీరు మార్చివేయ గలిగారు. ఆ కథను చెప్పండి.

జొని ఎర్క్సన్ తడ: సరే, జాని మరియు స్నేహితుల కుటుంబ రిట్రీట్ లో నేను ఆమెను కలుసుకున్నాను. ప్రత్యేక అవసరాలున్న వారికోసం కూడికలు. కార్లా తార్సస్ ఈ కూడికలకు వస్తానన్నది. నేను ఆమె రిజిస్ట్రేషన్ పత్రంలోని వివరాలను చదివినపుడు ఆశ్చర్యపోయాను. రెండు కాళ్ళను సర్జరీలో తొలగించారు. మూడుసార్లు గుండెపోటు వచ్చింది. ఒక కిడ్నీ లేదు. టిష్యూలలో అధిక మోతాదులో ద్రవాలు, గుండెకు నిరంతరం చికిత్స దాదాపు అంధురాలు, ఇటీవల మరో రెండు వ్రేళ్ళు పోయాయి. ఈమెను తప్పక కలుసుకోవాలని నిర్ణయించుకున్నాను.

ఆమెను కాంపస్ లో వెతికి పట్టుకుని "కార్ల, మీరు వచ్చినందుకు సంతోషమన్నాను". మరిన్ని శరీర భాగాల్ని పోగొట్టుకోడానికి ముందు ఈ కూడికకు వద్దామనుకున్నాను అన్నది. ఇప్పటికీ, ఈమెలో హాస్య ప్రియత్వం తగ్గిపోలేదని అనిపించింది. ఐతే, ఈమె చక్రాల కుర్చీలో ఉన్నది. క్రింది భాగంలో కుంటి కాళ్ళు బైటకు కనిపిస్తునాయి. ఆమెకు కర్రకాల్లు బిగించబడలేదు. లోహంతో తయారు చేసిన కాళ్ళు అవి. వ్రేల్లకు బెండేజీలు ఉన్నాయి. ఒక చేతికి మూడు వ్రేళ్ళు, మరొక చేతికి రెండు వ్రేళ్ళు. బెండేజీలు కట్టిన చేతుల్ని చూపిస్తూ, కాళ్ల స్థానంలో ఉన్న లోహాన్ని చూపిస్తూ "నేనెందుకు బ్రతకాలి? దేవుడు నన్నేలాగూ తీసుకుంటాడు, తొందరగా తీసుకోవచ్చు కదా? జాని, నేనెందుకింకా బ్రతకాలి?" చెప్పమని నన్నడిగింది.

అప్పుడు నేను “కార్లా! నా బైబిలు తీసి నేను చెప్పే వాక్యం చదవ మన్నాను”. ఆమెకది తమాషాగా అనిపించింది. ఎందుకంటే వ్రేళ్ళు లేని ఆమెను నేను. బైబిలు తెరిచి చదవ మన్నాను. ఐతే ఆమెకంటే ఘోరమైన పరిస్థితిలో నేనున్నానని చెప్పాను. నా వ్రేళ్ళు ఏమాత్రం కదలవు. ఆమె చేయి చాచి నా కాలికీ చక్రాల కుర్చీకి మధ్యనున్న బైబిలును అందుకున్నది. ఫిలిప్పీ ఒకటవ అధ్యాయం తెరిచి ఇరవై ఒకటి నుండి చదవ మన్నాను ఆమె చదివింది. నాకైతే, బ్రతుకుట, క్రీస్తే, చావైతే లాభము. జానికి చావైతే లాభము. ప్రభువు వద్దకు వెళ్ళడం నాకు మంచిది. ఇంకా చదవమన్నాను. ఆమె చదువుతున్నది. శరీరంలో జీవించడమే నాకు లాభకరమైన యెడల, నేనేం కోరుకోవాలో తోచడం లేదు. రెండిటి మధ్య ఇరుకున్నాను. నేను వెడలి పోయి యేసు క్రీస్తుతో ఉండవలెననే ఆశ ఉన్నది. ఐతే మిమ్ముని బట్టి జీవించుట మరింత అవసరమై యున్నది”.

“కార్లా, ఆగండి, చివరి భాగాన్ని మళ్లీ చదవండి, మీరు జీవించుట ఇతరులకు మరింత అవసరమై యున్నది క్లినిక్ లో మీ పుండ్లకు కట్టుకట్టే నర్సులకు యేసు క్రీస్తును గురించి తెలియదు. మీరు పడుతున్న భాద భయంకరమైనది. ఐతే, క్రీస్తు లేని నిత్యత్వంలో వారు అనుభవించబోయే భాదతో పోలిస్తే మీ భాద తక్కువే అనాలి. మీకు క్రీస్తును గురించి తెలియని పలువురు బంధువులున్నారు. కాలేజీలో మీతో బాస్కెట్ బాల్ ఆడిన స్నేహితులకు క్రీస్తును గురించి తెలియదన్నారు. హాస్పిటలులో ఎంతో మంది మిమ్మల్ని ఎంతగానో ప్రేమిస్తూ గౌరవిస్తున్నారని చెప్పారు. మీ స్నేహితు లందరూ మిమ్మల్నెంతో గౌరవిస్తున్నారు. కార్లా, వారి కోసం మీరు ఇకొంచం కలం ఈ లోకంలో బ్రతకాలి”. అని చెప్పాను

ఫిలిప్పీ 2:4 మీరు సొంత కార్యాల్ని మాత్రమే కాక ఇతరుల కార్యాల్ని కూడా చూడాలి. ఇతరులకు నిత్య రక్షణను అందించడం కంటే ముఖ్యమైన కార్యం మరొకటి ఉంటుందా? కార్లా, త్వరగా చనిపోదామనుకోకండి. ఇకొంత

కాలం ఓర్చుకోండి. ఎందుకంటే, మీరు బ్రతకడం తమకు అవసరమని అనుకునే ప్రజలు ఈ లోకంలో చాల మంది ఉనారని చెప్పాను.

పట్టుదలను ప్రోత్సహించే వచనాలతో ఇది కూడా ఒకటను కుంటున్నాను. స్వార్ధపూరితమైన నీ గూటిలో నుండి వెలుపలికి వచ్చి, పట్టువదలని నీ దృడ చిత్తం, దేవుడు కృపతో ఇచ్చిన ఓర్పులతో, నిన్ను గమనిస్తున్న నాస్తికులు, నిరాశా వాదుల మనసులు మారిపోయేలా వారిని ప్రభావితం చేయాలి. దేవుని కృపతో మీరు ఈ కష్టాన్ని భరిస్తున్న విధానాన్ని చూచిన తర్వాత మీరు నమ్మిన దేవుని గురించి వీరు ఆలోచించడం ప్రారభిస్తారు, కనుక మీరింకా కొంతకాలం జీవించాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__** ఊ మైకేల్, మనం బ్రతికుండడానికి నాలుగు కారనాలున్నాయన్నది. మనకొరకు – దేవుడు మరికొన్ని సంగతులను చూపించదలచాడేమో. కుటుంభంకోసం- స్నేహితులు, ఇతరుల కోసం, దేవుని మహిమ కోసం ఇంకొంతకాలం బ్రతకాలి. గమనిస్తున్న దేవ దూతల కోసం – కుటుంభం గురించి పరిశీలిద్దాం. ప్రజలు అంత్య దశకు వచ్చినపుడు తమ పిల్లలను మనుమసంతానాన్ని తమకుమారులను కుమార్తెలను, స్నేహితులను, పరిచయస్తులను తాము ప్రభావితం చేయగలమని తెలుసుకోవాలి. దాన్ని గురించి వివరించండి.

**డా. మైకేల్ ఈస్లి :**చనిపోయే ముందు చెప్పిన చివరి మాటలు గొప్ప ప్రభావాన్ని చూపిస్తాయి. జాస్, మీరు చెప్పిన నాలుగు సంగతులు మనలను ప్రభావితం చేయడానికి ఎంతో తోడ్పడతాయి, వీటి భలాన్ని, శక్తినీ ఊహించలేము. మనలో పలువురికి వయసు పైబడుతున్న కొద్దీ, జ్ఞానం పెరుగుతుంటుంది. యవ్వన కాలంలో ఉన్నకోపం, తొందరపాటు తగ్గిపోయి. శాంతంగా ప్రవర్తిస్తుంటాం. సమస్యల్లో ఉన్న ప్రజలను సానుబూతితో చూడటం ప్రారంబిస్తాం. మనబిడ్డలపై మరింత ప్రేమను చూపిస్తుంటాం. వారితో సంబంధంలో సమస్య

లోచ్చినప్పుడు సహనంతో క్రీస్తు ప్రేమను ప్రదర్శించగలం. ఇదివారి మనసులను మార్చగలదు. బాధల్లో ఉన్నప్పటికీ, వ్యాదులలో కష్టపడుతున్నప్పటికీ ఇతడు నాకు పరిచర్య చేశాడని వారు చెప్పగలుగుతారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** __:__జీవితంలో పరిస్తులన్ని చెడిపోతున్నపుడు నిరాశ పడవద్దని మీరు ప్రజలను ఎలా ప్రోత్సహిస్తారో మీరిద్దరూ ప్రజలకు చెప్పాలి.

**జోని ఎర్కసస్ తడ:** చూడండి, మనకోసం ప్రార్ధించే వారిని దగ్గర ఉంచుకోవడం మంచిదనుకుంటాను. ఏలయనగా మనము పోరాడునది వదలని నొప్పితో కాదు. మనం పోరాడేది శరీర ప్రకారమైన పక్షవాతంతో కాదు. లేక వెన్నెముకకు దెబ్బ, లేక నరాల బలహీనత, లేక ఒస్తియో గెనెసిస్ ఇం- పర్ఫెక్టా, లేక లో గెహ్రిగ్ వ్యాధి. లేక మెదడు వ్యాధితో కాదు. మనలను ఓడించి, నిరాశా నిస్పృహలలో ముంచే. ప్రధానులతో, అధికారులతో ప్రస్తుత అధికార సంబందులగు లోకనాదులతో ఆకాశమండలమందున్న దురాత్మల సమూహంతో పోరాడు తున్నాం. కనుక నిరాశా నిస్పృహలనే ఈ బలమైన దుర్గాలను మీకోసం ప్రార్ధించమని స్నేహితులను అడగడం ద్వారా కూలత్రోయండి. మీకు క్రైస్తవ స్నేహితులు లేనట్లైతే, దగ్గరలో ఉన్న చర్చితో సంప్రదించి మీకోసం ప్రార్ధన చెయ్యమని అడగండి. మీకోసం ప్రార్ధించేవారికి మీ అవసరాల్ని తెలపండి. ఎందుకంటే, ప్రార్ధన హృదయాల్ని మారుస్తుంది. ప్రార్ధనతోమీ ఆలోచనా విధానం మారుతుంది. ప్రార్ధన మీ కృంగుదలను తొలగిస్తుంది. ఇతరులకు సహాయపడాలి. ఒక ప్రోగ్రాంలో నేను చెప్పినట్లుగా ఎవ్వరూ ఒంటరిగా కష్టపడకూడదు. అందుకే దేవుడు ఆత్మ సమాజాన్ని సృష్టించాడు. సహాయపడండి, సహాయాన్నడగండి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** __:__అవును. పదేళ్లుగా, గదిలో ఒక మూలలో, నక్షత్రాలని కూడా చూడలేని స్థితిలో పడి ఉన్న ఒకామె కథను మీరు ఇంతకు మునుపు మాకు చెప్పారు.

జోని ఎర్కసస్ తడ: ఔను

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__మీ కోసం ప్రార్థించండి తనకు సంతోష మన్నది.

జోని ఎర్కసస్ తడ: నిజమే. అది ఒక చిన్న బృందం. ముప్పై ఐదుగురు వ్యాధులతో కష్టపడుతున్నారు. ఈమె పేరు రికా తేరాస్, దక్షిణ ఆఫ్రికాలో ఉన్నది. పదేళ్లుగా మంచంలో ఉన్నది. నేనొక సారి ఆమెకు ఈమెయిలు పంపించి చెప్పాను. ఈ రాత్రి మీరు నక్షత్రాలని చూడాలని ఆశిస్తున్నాను. ఆమె దక్షిణ ఆఫ్రికాలో ఉన్నది. ఓహ్ జాని నేను చాలా ఏళ్ళుగా నక్షత్రాలను చూడనేలేదు. నా బెడ్ ఒక మూలాన ఉంది. ఈ మూలలో నుండి చూస్తే నాకు నక్షత్రాలు కనబడవు. ఐతే అవి ఉన్నాయని తెలుసు గనుక తృప్తి పడుతున్నా నన్నది. నా కోసం, మైకేల కోసం, రోగులందరి కోసం ప్రార్థించడం తనకు సంతోషాన్నిస్తున్నదని చెప్పింది. ఆమె విజ్ఞాపన ప్రార్థన చేస్తున్నట్లైతే, నేను కూడా ఉత్సాహాన్ని పుంజుకుని, పరిశుద్ధత్ముడు నా చేత చేయించదలచుకున్న పనిని చేయడానికి సిద్ధ పడగలను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__మంచిది. వచ్చేవారం మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను. మీకు నిరంతరం, న్యుమోనియా, చాతి కేన్సరు, తీవ్రమైన నొప్పిలాంటి సమస్యలు వస్తుండగా మళ్ళీ కృంగుదలలోకి పడిపోకుండా ఎలా నిభాయించుకోగలిగారు? ఎక్స్ప్రెస్ రైలు లాగా అది ఆగకుండా వేగంగా దూసుకుని పైకి వస్తూనే ఉన్నది. పలుమార్లు నిరాశా నిస్పృహల్లో కృంగిపోయారు. మీకు వచ్చిన బాధలే ప్రేక్షకులకు కలిగినప్పుడు. వారు ఏంచెయ్యాలో సలహా యివ్వండి. వచ్చేవారం కార్యక్రమం తప్పక చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org